ANDHRA JYOTI V JAYAWADA Regd No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones 74212 74343

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం!
వారం వారం తప్పక చదవండి
వెల · 60 పైసలు

సంపుటి 15
సంచిక 128

విజయవాడ, నవంబరు 9, 1974 శనివారం

6 పేజీలు
25 పైసలు

అమ్మకమునకు
ఖాళీ పీపాలు మంచివి 200 అమ్మబడును
వివరములకు
జాస్తి మల్లికార్జునుడు సన్స్
ఒర్మా షెల్ ఏజెంట్సు
ఏలూరు — ఫోన్ నెం 272

"హైకోర్టులు విడుదల చేసిన స్మగ్లర్లను చట్టంలోని లోపాలు కాపాడ లేవు"

ఆర్థిక నేరస్థులపై తీవ్ర చర్యలు గైకొనగలమని ప్రధాని హెచ్చరిక

"అవును అద్దెకు ఇచ్చే ఇల్లే కాని కనీసం మేము చెల్లించవలసిన ఇంటి పన్నుతో సమానంగా (అద్దె ఇవ్వగలిగిన వారికే ఇస్తాము."

474 మంది స్మగ్లర్ల అరెస్టు

కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 8— కడచిన అక్టోబర్ 29 వ తేదీ నుంచి ఇప్పటి వరకు 474 మంది స్మగ్లర్లను అంతరంగిక భద్రతా చట్టంక్రింద అరెస్టు చేసినట్టు కేంద్ర అర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ యిన్నాళ్ళ తెలిపారు.

అహమ్మదాబాద్, నవంబరు 8—స్మగ్లర్లు, దొంగనిల్వదారులు, గుప్తధనం చెలామణి చేసేవారు "సాంకేతిక కారణాలను" ఆసరాగా తీసుకొని తప్పించుకొనకుండా ప్రభుత్వం చూడగలదని ప్రధాని ఇందిరా గాంధి నేడు హెచ్చరించారు.

ఇతరత్రా జారికి లభించవలసిన ప్రయోజనాలను కాజేసే "అవినీతి పరుల"పై చర్యలు గైకొనడానికి ప్రభుత్వం పరికొన్ని పద్ధతులను గురించి "ప్రభంగా యోచిస్తున్నదనే" ప్రధాని వెల్లడించారు.

గుజరాత్ విశ్వవిద్యాలయం ఆవరణలో అహమ్మదాబాద్ టెక్స్‌టైల్ పరిశోధన సంస్థ రజతోత్సవాలకు ప్రధాని ప్రారంభోత్సవం చేశారు.

రెండు నెలల క్రితం ప్రభుత్వం వ్యయం ద్రవ్య చలామణి తగ్గింపుకు గైకొన్న చర్యలను ప్రధాని ప్రస్తావించారు. స్మగ్లర్లు గుప్తధనంవున్న వారిపైన, దొంగ నిల్వదారున్న వారిపైన చర్యల వలన ధరలు పెరగకుండా నిలిచాయని అన్నారు.

పెట్కు వస్తువుల ధరలు తగ్గాయని కూడా ఆమె అన్నారు

సూర్యరశ్మిపై పరిశోధన

సూర్యరశ్మిని వినియోగించుకొనడానికి దేశంలో పరిశోధన కృషి జరుగుతున్నదని ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ వెల్లడించారు.

సంవన్న దేశాలు కూడా పెట్రోల్, విద్యుత్శక్తి కొరత వలన సూర్యరశ్మివంటి సహజ వనరులను వినియోగించుకొనడానికి ప్రయత్నిస్తున్నాయని ఆమె అన్నారు.

ప్రధాని ఇక్కడకు సమీపంలో దుర్భిక్ష నివారణ పథకం అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

వ్యవసాయ రంగాన్ని విస్మరించామనే విమర్శ వుందని, పరిశ్రమలు, వ్యవసాయం చేదోయివాదోడుగా అభివృద్ధి చెందాలని ప్రధాని అన్నారు.

పరిశ్రమలు పెట్కు రంగాల అభివృద్ధికి దోహదం చేస్తాయని, దానిలో వ్యవసాయం కూడా ఒక రంగమని అన్నారు.

పెట్కు కారణాల వలన ఇటీవల కొద్ది సంవత్సరాలలో దేశంలో ఇబ్బందులు పెరిగాయని, ఇట్టి ఇబ్బందులు ఇండియాకు మాత్రమే పరిమితం కాలేదని, సంవన్న దేశాలలో కూడా ఇదే పరిస్థితి వుందని అన్నారు. వర్షపాతం సరిగా లేనందున అమెరికా, కెనడాలలో కూడా ఆహారధాన్యాల నిల్వలు తగ్గిపోయాయని అన్నారు

దేశంలో లభించే వనరులను ఉపయోగించి, ప్రజల బాధలను సాధ్యమైనంత మేరకు తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆమె అన్నారు

దుర్భిక్ష నివారణ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చి, అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు విస్మరించరాదని, దాని వలన భవిష్యత్తులో కూడ ప్రజలు బాధలకు గురికావలసి వస్తుందని అన్నారు.

దేశంలో వివిధ రకాల ఆందోళనలను ప్రధాని విరమించారు. కష్టాలను తొలగించడానికి అవిశ్రాంతంగా కృషి జరుగుతుందని ఆమె అన్నారు

ఈ ఆందోళనవలన మన వనరులను శాంతిభద్రతల పరిరక్షణకే వినియోగించవలసివస్తున్నదని. దేశంలోని ఎత్తిపాంతాలకి నిత్యావసర వస్తువుల సరఫరాకు వరిపాలనా యంత్రాంగం సమర్థవంతంగా నడిచేయవలసివుందని అన్నారు.

ప్రజల ఇబ్బందులను ఎలా తగ్గించగలమన్నదే అందరి లక్ష్యంగా వుండాలని ఆమె అన్నారు.

కేంద్ర విద్యాసలహా సంఘం సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

అపరిష్కృతంగా వున్న అభివృద్ధి పథకాల అమలు

పార్లమెంటు సభ్యులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 8— పెండింగ్‌లో వున్న అభివృద్ధి పథకాల గురించి కేంద్రానికి నివేదించడానికి సమైక్యంగా కృషి చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

పెండింగ్‌లో వున్న పెట్కు సమస్యల గురించి చర్చించే నిమిత్తం నిన్న ఇక్కడ జరిగిన ఎం.పి.ల సమావేశంలో ఆయన పై విజ్ఞప్తి చేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ, కేంద్ర విశ్వవిద్యాలయం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, విద్యుదుత్పత్తి ఎతకాలు వ్యయసాయోత్పత్తి తదితర అంశాలపై ముఖ్యమంత్రి, ఆయా శాఖల మంత్రులు సమావేశంలో వివరించారు.

వ్యవసాయ, విద్యుదుత్పత్తి ఎతకాలకు కేంద్రం మరిన్ని నిధులు కేటాయించవలసిన అవసరాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు ఈ విషయంలో రాజకీయాలకు తావు లేకుండా కేంద్రానికి నివేదించవలసిందిగా ఆయన ఎం. పి.లను కోరారు.

చర్చలలో పాల్గొన్న ఎం.పి. లలో శ్రీయుతులు వి. బి. రాజు, పి.వి.జి. రాజు ఎం కృష్ణ వి వెంకట సుబ్బయ్య, కొమ్మా రెడ్డి సూర్యనారాయణ, ఎం. ఆనందం, ఎస్. జనార్దనరెడ్డి, డాక్టరు పేర్కొంటే, ఎం. ఎస్. సంజీవరావు, వి. పాపిరెడ్డి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ వున్నారు.

ఉక్కు ఫ్యాక్టరీకి సంబంధించి, ఈ ఏడాది కేటాయింపులు రెండుకోట్లనుంచి ఏడుకోట్ల రూపాయలకు పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు అంతేగాక మొదట గోదావరి నదీజలాలు విశాఖకు మళ్ళించే ఎత్తకం మంజూరు చేయాలని [illegible] ఉక్కు ఫ్యాక్టరీ ఎనులు సమీక్షించడానికి ఉన్నతస్థాయి సంఘం నియమించాలని యోచిస్తున్నట్టు చెప్పారు.

నాగార్జునసాగరు ప్రాజెక్టుకు అదనంగా ఏడుకోట్లు మంజూరయితే, ఈ ఏడాది పనులు శీఘ్రంగా నిర్వహించవచ్చని, దాని వల్ల బడవ ప్రజలకి మిగతా కాలంలో ఎదానికి 1½ కోట్ల ఖర్చు దొయ్యిన మరింత కృషి చేయడానికి ప్రాతిపదిక కాగలదని ముఖ్యమంత్రి ఎం పి లకు చెప్పారు.

ఇప్పటికి ఈ ప్రాజెక్టుపై 200 కోట్ల వెచ్చించడం జరిగిందని ప్రాజెక్టు వ్యయం 312 కోట్లని ఆయన చెప్పారు.

ఈ ఏడాది నడికుడి — బీబీనగర్ రైల్వే లైన్ ఎని చేపట్టి, తగిన నిధులు మంజూరు చేయించడానికి కేంద్రానికి నివేదించవలసిందిగా శ్రీ వెంగళరావు, ఎం. పి. లను కోరారు

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పొక్కా రావు, కెక్స్‌టైల్ శాఖమంత్రి శ్రీ కె పి కేశవులు ఏమ శాఖల గురించి వివరించారు.

విజయవాడ, హైదరాబాద్, కడపలలో గల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్ శక్తిని వంద కిలోవాట్లకు పెంచి విశాఖ కడప కేంద్రాలలో స్టూడియో సౌకర్యాలు కల్పించడానికి కేంద్రాన్ని కోరవలసిందిగా ఆర్థిక సమాచార శాఖ మంత్రి శ్రీ పి రంగారెడ్డి విజ్ఞప్తిచేశారు గతఏడేళ్ళుగా ఈ కోర్కెను [illegible] చేస్తున్నామని ఆయన అన్నారు

దేశంలో పెద్ద భాషలలో రెండవదైన తెలుగులో ఇతర ప్రాంతాలనుంచి కార్యక్రమాలు ప్రసారం చేయడానికి సౌకర్యాలు కలుగజేయమని కోరవలసిందిగా కూడా ఆయన సూచించారు

తెలుగు చలన చిత్ర నిర్మాతలకు కలర్ ఫిల్మ్ సరఫరా చేయించడానికి కేంద్రానికి నివేదించవలసిందిగా కూడా ఆయన అభ్యర్థించారు

మా ల్రోకు నెహ్రూ అవార్డు

న్యూఢిల్లీ, నవంబర్ 8— అంతర్జాతీయ అవగాహనకు ప్రోత్సహించే జవహర్‌లాల్ నెహ్రూ అవార్డును 1972 సంవత్సరానికి ఫ్రెంచి రచయిత అంద్రేమాల్రోకు ప్రదానం చేయాలని నిర్ణయించారు.

ఈ విషయాన్ని సాంస్కృతిక వినిమయాల భారతీయ మండలి నేడిక్కడ ప్రకటించింది

ఆ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు: మానవుని గౌరవాన్ని కాపాడడానికి అపూర్వమైన కృషిచేసిన వ్యక్తి మాల్రో ఒక మనిషిని మరొక మనిషి దోచుకొనడానికి వ్యతిరేకంగా ఆయన కలంతో కత్తితోకూడా పోరాడారు ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో కోట్లాది ప్రజల బాధలను తొలగించడానికి కృషిచేసిన మహనీయుడు.

ప్రపంచ ప్రజల మధ్య అంతర్జాతీయ అవగాహన సుహృద్భావం పెంపొందడానికి జీవితకాలం ఆయన జరిపిన పోరాటానికి ఈ బహుమతిని ప్రదానం చేయాలని నిర్ణయించడం జరిగింది

జీవిత విశేషాలు

శ్రీ మాల్రో 1901లో జన్మించారు ఆయన ఫ్రాన్సులో ప్రముఖ రచయిత మాత్రమే కాక రాజకీయవేత్త కూడా కళా చరిత్ర పురావస్తు శాస్త్రాలలో ఆయన నిధి

శ్రీ మాల్రో ప్రపంచ పోరాటాని చెప్పవచ్చు స్పానిష్‌లో జరిగిన కమ్యూనిస్టు తిరుగుబాట్లలో ఆయన వారితోపాటు పాల్గొన్నారు: స్పెయిన్ అంతర్యుద్ధంలో పోషిస్టుల తరపున పోరాడారు

రెండవ ప్రపంచయుద్ధంలో ఆయన ఫ్రెంచి టాంక్ కమాండర్‌గా వున్నప్పుడు నాజీలు పట్టుకున్నారు గాని ఆయన తప్పించుకొని వారి ప్రతిఘటనోద్యమంలో పాల్గొన్నాడు.

చార్లెస్ డిగోల్ హయాంలో ఆయన మూడు సార్లు (1958, 1962, 1966) ఫ్రెంచి మంత్రివర్గంలో సమాచార సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రిగా ఎని చేశారు.

ఆయన వ్రాసిన పెక్కు నవలలు లా కండిషన్ హుమెయిన్, ఎల్ ఎస్పెయిర్ మొదలైనవి స్వానుభవపూర్వకమైనవి. ఇవి ఇంగ్లీషులోకి అనువదించబడి ప్రపంచ ప్రజలను పులకరింపజేశాయి ఆయన కథానాయకులందరు తీవ్ర సంక్షోభ పరిస్థితులలోకూడా మానవతను విడనాడరు వారిదారినడిచి వ్యవహరిస్తారు

కథారూపంలో గ్రంథాలెన్నింటినో ఆయన రచించారు అంద్రే మాల్రో (1901 అనుయాయి

ఆయన బ్రిటిష్ విమోచన సమరంలో కూడా పాల్గొనగలనని ప్రకటించారు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా, దాన్ని ప్రతిఘటించడానికి ముందుకు పురికొలిపే 74 సంవత్సరాల వయస్సుగల ఈ ఫ్రెంచి ప్రతిభాశాలి ప్రత్యేకత.

అహమ్మదాబాద్‌లో ప్రధానికి ఘన స్వాగతం

బంద్ - జరపాలనే ప్రయత్నం వైఫల్యం

అహమ్మదాబాద్, నవంబర్ 8—ప్రధాని ఇందిరా గాంధి నేటి ఉదయం 11.45 గంటలకు దిల్లీనుంచి ఇక్కడకు విమానంలో వచ్చారు

ఆమెకు ఇక్కడ ఘనస్వాగతం లభించింది. నల్లజెండాల ప్రదర్శన జరగబోతుందని అహమ్మదాబాద్ బంద్' నిర్వాహకులు విజ్ఞప్తిని ఎవరు పట్టించుకోలేదు ఎక్కడ నల్లజెండాల ప్రదర్శన కనిపించకపోయింది.

విమానాశ్రయంలో కాంగ్రెసు కార్యకర్తలు ఇందిరా గాంధి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

'ఇందిరా గాంధిని బహిష్కరించండి' అనే నినాదం ఇంటి పైకప్పునుంచి యువ్వాలని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు, విద్యార్థి, కార్మిక సంఘాల ప్రతినిధుల కమిటీ ఆదేశించింది అయి... అదేమీ జరగలేదు పైగా ఆమెకు ఘనస్వాగతం లభించింది.

జనులు, బోళిబిల్లులు మామూలుగా ఎగిరిస్తున్నాయి. తొమ్మిది మంది విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టుచేశారు

మెయిన్‌రోడ్డులో కొన్ని దుకాణాలు మాత్రం మూసివేసి వున్నాయి

ప్రధానికి స్వాగతం చెప్పినవారిలో కేంద్ర మంత్రి శ్రీ హెచ్ ఎం. త్రివేది, జి. ఏ ఎస్. కార్యదర్శి శ్రీ ప్రభుదాస్ పటేల్, గవర్నరు పలోదాలు శ్రీ సరీన్ ఉన్నతాధికారులు వున్నారు.

గవర్నరుదంపతులతో పాటు ఆమె కారులో అహమ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ ఎరిపోరచ సంస్థారజతోత్సవం ప్రారంభోత్సవంలో పాల్గొనడానికి వెళ్ళారు

ఇంతమంచార్యం జరిగిన సభలో ప్రధాని ప్రసంగిస్తూ, గుజరాత్‌లో కేంద్రం పనకు విధానం అనుసరిస్తున్నదని కొన్ని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణ కాదని అన్నారు

దేశంలోని ఇతర ప్రాంతాల సమస్యలతోపాటు గుజరాత్ సమస్యలపట్ల కూడా కేంద్ర ప్రభుత్వానికి సానుభూతి వున్నదని ప్రధాని అన్నారు

నల్లజెండాల ప్రదర్శన జరిపినవారి అరెస్టు

అహమ్మదాబాద్‌లో ప్రధాని రాక సందర్భంలో

అహమ్మదాబాద్, నవంబర్ 8—ప్రధాని ఇందిరా గాంధి విమానం అహమ్మదాబాద్ చేరక పూర్వమే విమానాశ్రయంలో నల్లజెండాల ప్రదర్శన జరపడానికి వచ్చిన వారిని పోలీసులు అరెస్టుచేశారు.

ప్రధాని కారులో వెడుతున్నప్పుడు ఆశ్రమం రోడ్డులో నలజెండాల ప్రదర్శన జరిపినందుకు 25 మందిని అరెస్టుచేశారు.

బర్మా మాజీ ప్రధాని ఉను అలహాబాద్ ఆగమనం

అలహాబాద్, నవంబర్ 8 -బర్మా మాజీ ప్రధాని ఉను నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు ఆయన నగరంలో ఒక రోజు వుంటారు.

మునిసిపల్ ఎన్నికల వాయిదా

శ్రీ ఎం.నారాయణరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 8— ఇంత వరకు ఓటర్ల జాబితా పూర్తికానందువల్ల డిసెంబరులో జరపడానికి నిర్ణయించిన మునిసిపల్ ఎన్నికలు వాయిదా వేయాలని శాసనసభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి నిన్న ఒక పత్రికా ప్రకటనలో కోరారు

వార్డుల వారీగా జాబితా స్థిరం చేసిన తర్వాత అందులో హద్దులు, చేర్పులకు 14 రోజుల వ్యవధి కూడా అవసరం కాబట్టి అలాంటి కార్యక్రమం పూర్తయే బర్యంతం ఎన్నికలు తేదీని ప్రకటించ కూడదని ఆయన అన్నారు.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం డిసెంబరు మాసాంతంలోగా రాష్ట్రంలో 80 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరుగవలసివున్నది.

బియ్యం రేట్లు సవరణకు కోస్తాజిల్లాల మిల్లర్ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 8— వాలుగు కోస్తా జిల్లాలకు చెందిన బియ్యం మిల్లుల యజమానుల సంఘాల తరపున ఒక ప్రతినిధి బృందం శాసన మండలి సభ్యుడు శ్రీ కె రోశయ్య నాయకత్వాన నేడు ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు కలుసుకుని మిల్లింగ్ బార్లు పెంచుగుదల దృష్ట్యా లోగడ ప్రకటించిన బియ్యం రేట్లను ప్రభుత్వం మరల పరిశీలించేటట్టు చూడాలని కోరారు

ప్రభుత్వం ధాన్యం రేటు హెచ్చించడం మంచిదే కాని దీనికి తీసుకోవడం జరిగిందని, దీనికి పరిణామాలు [illegible] పెట్టుబడి కారుచౌకగా చెల్లించవలసిన పరిస్థితులు ఏర్పడుతాయని, అవి పరిశ్రమలోకి [illegible] పరిస్థితులు ఏర్పడుతాయని వారు మెమొరాండంలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రిని కలుసుకున్న ఈ ప్రతినిధి బృందంలో శ్రీయుతులు కె ఎస్. కృష్ణమూర్తి, టి.వి.సుబ్బయ్యశెట్టి, కె. రాజేంద్ర ప్రసాద్, టి. వి. శివ్వయ్యశెట్టి కలరు.

మిల్లర్లు బార్లింగ్ పరిమితులను రద్దుచేయాలని కూడా సవరించాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

సంబంధిత మిల్లర్ల తరపున అయిదు మిత్రిగా సమర్పించిన మెమొరాండంలో గుంటూరు జిల్లాలో ప్రస్తుతం నెలకు 1,60,000 బస్తాల బియ్యం ఉత్పత్తి అవుతుంటే దీని 1,80,000 బస్తాల బియ్యం ఉత్పత్తి అవుతుందని తగ్గించాలని కోరారు.

పాట్నాలో సి.పి.ఐ. ప్రదర్శన

పచ్చే 11 వ తేదీన

పాట్నా, నవంబర్ 8— పచ్చే ఎనిమిదవ తేదీన పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ పెద్ద ప్రదర్శనను నిర్వహిస్తుంది.

బీహార్ అసెంబ్లీని రద్దు చేయాలని సర్వోన్నత నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని ఎదుర్కొనడమే గారు, ఈ ప్రదర్శన లక్ష్యం. మధ్యాహ్నం బీహార్‌లో బంగ్ బల్వాదారులకు, అక్రమ లాభాలు పొందేవారికి, అవినీతిపరులకు కష్టాలు అధికారులు. రాజకీయపక్షాలకు వ్యతిరేకంగా "యువశక్తి" ప్రకటించిన సి.పి.ఐ. బీహార్ శాఖ కార్యదర్శి శ్రీ నరేంద్ర అన్నారు.

అభివృద్ధి నిరోధకులు అవినీతి పరులను ఎదుర్కొనే స్థితిలోనే అయిన అన్నారు.

ఈ సంస్కరణలు అమలు జరగాలని. బంగ్ నిల్వదారులు వెలికి తీయాలని కొనుగోలు విరాపడెటుని అంటోళనను ఆపమ కొనసాగించగలమని అయిన అన్నారు. ఈ ప్రదర్శనకు విద్యార్థి కార్యాచరణ సంఘం ఆధ్వర్యాలు బల్పించేటి అట్టి చర్యలను త్రిప్పికొట్టగలమని అయిన హెచ్చరించారు.

నగర పోలీసు కమిషనర్‌పై హైకోర్టు నిశిత వ్యాఖ్యలు

వ్యాపారస్తుని డిటెన్షన్ ఉత్తర్వు అమలుపై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 8— ఆంతరంగిక భద్రతాచట్టంక్రింద ఒక వ్యాపారస్తుని డిటెన్షన్ చేసిన విషయంలో హైకోర్టు నగర పోలీసు కమిషనర్ పైన అంతిమ అనే స్టేట్‌మెంట్ పైన నిశిత వ్యాఖ్యలుచేసింది. వారి ప్రవర్తన ఆంతరంగిక భద్రతా చట్టాన్ని, ఆ చట్టాన్ని అమలుపరిచే అధికారులను కించపరచే విధంగా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల ఇది పౌర హక్కులకు సంబంధించినదని అన్నారు.

న్యాయమూర్తులు శ్రీ చిన్న పి రెడ్డి, శ్రీ కె ఎ. ముక్తాదార్‌లతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచి రిట్‌ను ఆమోదించి హైదరాబాద్‌లోని రాయల్ మెడికల్ హాల్‌కు చెందిన రాయల్ లేబొరేటరీస్ భాగస్వామి శ్రీ జగదీష్‌ప్రసాదుగుప్తా డిటెన్షన్‌ను రద్దుచేసింది. శ్రీ గుప్తాను గత ఏప్రిల్‌లో ఆంతరంగిక భద్రతాచట్టం క్రింద డిటెన్షన్ చేశారు

డిటెన్షన్ ఉత్తర్వు పోలీసు కమిషనర్ సెప్టెంబరు 4 వ తేదీన జారీచేయగా విడుదలను సెప్టెంబరు 26 వ తేదీన మాత్రమే అరెస్టుచేశారు.

ప్రస్తుత కేసులో, డిటెన్షన్ ఉత్తర్వు ఇచ్చిన తరువాత పన్నెండు రోజుల వ్యవధి దాటిపోకముందుగాని, తరువాతగాని ప్రభుత్వ అనుమతి తీసుకోవాలన్న దాన్ని డిటెన్షన్ చేసే అధికారి (పోలీసు కమిషనర్)కి లేకపోయిందని కోర్టు అభిప్రాయపడింది

పోలీసు కమిషనర్ తన కౌంటర్ అఫిడవిట్‌లో, ఇందుకు కారణం. డిటెన్షన్ ఉత్తర్వు ఇచ్చినట్టుగా ప్రయత్నాలు కొనసాగుతున్నందున 12 రోజుల లోపల అనుమతికి ప్రతిపాదనకి పంపించలేదని. వెంటనే పంపించవలసిన అవసరంలేదని 12 రోజుల గడువు పుచుముందు వీలైనంత తొందరలో పంపించాలని కమిషనర్ అభిప్రాయపడినట్టు తెలియజేశారు 'ఈలోగా మామూలుగా వుంటే ఎనులుగాక అత్యవసర సమస్యలు చూసే ఎని ఒత్తిడిలో వున్నానని. అందువల్ల 12 రోజుల గడువు అయిపోయింది"ని కమిషనర్ తెలియజేశారు

కమిషనర్ స్టేట్‌మెంట్లు పేలవంగా ఉన్నాయని. ఆంతరంగిక భద్రతాచట్టాన్ని ఆ చట్టాన్ని అమలుజరిపే అధికారులను కించపరచేవిగా ఉన్నాయని వారు తమ తీర్పులో పేర్కొన్నారు.

బొలీవియాలో సైన్యం తిరుగుబాటు అణచివేత

లాపాజ్, నవంబర్ 8— బొలీవియాలో ప్రెసిడెంట్ హ్యూగో బంజర్ నిరంకుశత్వ ప్రభుత్వంపై నిన్న సైనికులు, కొరులు తిరుగుబాటుచేసి. ఇక్కడకు 330 కిలోమీటర్ల తూర్పుగా వున్న శాంతాక్రజ్ నగరాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

అయితే శాంతాక్రజ్ రేంజర్ రెజిమెంటులో కొద్దిమంది మాత్రమే తిరుగుబాటు చేశారట్టు జనరల్ బంజర్ ప్రభుత్వం ప్రకటించింది.

శాంతాక్రజ్‌ను ప్రభుత్వం స్వాధీనపరచి విమానాలను పంపినట్టు ఫ్రెంచీకరించిన బడిన వార్తలు తెలియజేస్తున్నవి. శాంతాక్రజ్‌లో కాల్పులు జరిగినట్టు తెలియరాలేదు.

ఈ తిరుగుబాటుకు జనరల్ జాగువా ప్రోడో మెంటానో, జనరల్ అర్మాండో అల్వారెజ్‌లు నాయకత్వం వహించినట్టు లాపాజ్‌లోని తాయింట్ మిలిటరీ కమాండ్ ప్రకటించింది.

వార్తలపై ప్రభుత్వం స్పెన్సర్ షిపి నిధింపడానికి ముందు శాంతాక్రజ్‌లోని కొన్ని రేడియో ప్రసారాలు వినబడ్డాయి.

సెనెటర్లను లిబర్టాడోర్స్ పార్టీలకు చెందిన బొలీవియా సోషలిస్టు పార్టీలకు ప్రభుత్వ వర్గంవారు జరిపిన ఈ తిరుగుబాటుకు సైన్యంలో కొంతమంది మద్దతు కలదని టెలివిజన్ వార్తలవల్ల తెలుస్తున్నది.

ప్రభుత్వం ప్రకటన

దేశం తూర్పు ప్రాంతంలో [illegible] నాటును అణచివేసినట్టు బొలీవియా ప్రభుత్వం పన్న ప్రకటించింది ఈ సందర్భంలో కర్ఫ్యూలు ఏమీ జరగలేదని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో కత్తి నూనె నిల్వల స్వాధీనం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 8— నగరంలో వంటనూనెల విక్రయ కేంద్రమైన కిషన్‌గంజ్‌లోని నూనె దుకాణాలపై ఆరోగ్య శాఖకు చెందిన విజిలెన్స్ సెల్ అధికారులు గత రెండురోజులుగా దాడులు జరిపి పెద్దమొత్తాన కత్తి నూనెను స్వాధీనం చేసుకొన్నారు.

శ్రీ ఎమ్. వి. థామస్ నాయకత్వంలో జరిగిన ఈ దాడులలో నిన్న 13 వేల రూపాయలు విలువగల 150 కిలోల నూనె మొన్న 250 కిలోల నూనెను స్వాధీనం చేసుకొన్నారు

మంచినూనెలో అమదం కలిపి కత్తి చేసినట్టు తెలుస్తున్నది అరెస్టులు ఏమీ జరగలేదు

కాకినాడలో విద్యార్థులసమ్మె

శ్రీ జయప్రకాశ్ ఆందోళనకు మద్దతుగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, నవంబరు 8— బిహార్ లో జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని సమర్థిస్తూ, నేడిక్కడ ఎం ఎస్ ఎస్ డిగ్రీ కాలేజి విద్యార్థులు సమ్మె చేశారు

తరగతులను బహిష్కరించారు విద్యార్థి నాయకుడు శ్రీ బాజయకుమార్ రెడ్డి నాయకత్వాన పట్టణంలో ఊరేగింపు జరిగింది.

ఏ ఆర్ కాలేజీలో పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులను సత్వరమే ప్రారంభించాలని కోరుతూ లాంఛనపూర్వకంగా సమ్మె చేశారు

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీని, నెల కొల్పాలని, సరసమైన ధరలకు బెల్లం కాగితాలను సమకూర్చేయాలని కూడా అధికారులను కోరుతూ సమ్మె చేశారు

వై. ఎం. సి. ఎ. లో ఫ్రెంచి తరగతులు

హైదరాబాద్, నవంబర్ 8— నేటినుంచి హైదరాబాద్ వై. ఎం సి. ఎ. ఫ్రెంచి తరగతులను నిర్వహించనున్నది.

ఈ కోర్సులు ఉదయం సాయంత్రం సంటాయి.

ప్రభుత్వం ప్రకటన

దేశం తూర్పు ప్రాంతంలో [illegible] నాటును అణచివేసినట్టు బొలీవియా ప్రభుత్వం పన్న ప్రకటించింది ఈ సందర్భంలో కర్ఫ్యూలు ఏమీ జరగలేదని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పూలదండలకు బదులు నిధి సేకరణ

శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

హైదరాబాదు, నవంబర్ 8— పూలమాలలకు వెచ్చించే దానంలో కొన్ని సంస్థల సహాయార్థం నిధిని ఏర్పాటు చేయడం పరిశీలించాలనిని కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు సూచించారు.

ఐ.ఎస్ టి.యు.సి రాష్ట్ర [illegible] ఏర్పాటుచేసిన సన్మాన సభలో దాదాపు 100 పూల మాలలు అయినను సమర్పించినట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి [illegible] సూచించారు.

[illegible] ఒక పూలమాలనే [illegible] అయ్యే వ్యయాన్ని [illegible] నిధిగా [illegible] దాగుంటుందని ఆయన అన్నారు.

పూనా క్రికెట్

టెస్టింగ్ జట్టుచే నష్టంలేకుండా 30 పరుగులు

పూనా నవంబరు 8— టెస్టింగ్ ఎలెవెన్ మధ్యలో [illegible] ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో నేడు [illegible] ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టం లేకుండా 30 పరుగులు చేసింది

అంతకుముందు ఎలెవెన్ మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో మొదట వికెట్లు నష్టానికి 300 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

1974 నవంబర్ 9 శనివారం	1974 నవంబర్ 10 ఆదివారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ ౬॥ దశమి. రా॥ 2-22 పుట్టు. రా॥ 9-04 వర్జం పా॥ 6-08 లకు తె॥ 8-50 లకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ ౨॥ ఏకాదశి: మ॥ 12-10 ఉత్తరాభాద్ర. రా॥ 7-37 వర్జ్యం: తె॥ 3-35 నుంచి 5-07 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

అమెరికన్ ఎన్నికలు

అమెరికాలో మొన్న జరిగిన ఎన్నికలలో డెమొక్రాట్ల బలం పెరగడంలో ఆశ్చర్యం లేదు వాటర్‌గేట్ వ్యవహారం తర్వాత మరొక విధంగా ఫలితాలు వుండడానికి వీలు లేదు. ఆ ఉదంతంతో ప్రెసిడెంట్ నిక్సన్ తాను పతనంచెందడమే కాక, తన పార్టీని కూడా తనతోపాటు అధోగతికి ఈడ్చుకొనిపోయారు.

ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలలో డెమొక్రాట్లు మూడింట రెండు వంతులకు పైగానే గెలుచుకున్నారు. అదే విధంగా సెనేట్‌లో వారికి దాదాపుగా మూడింట రెండు వంతుల మెజారిటీ లభించింది గవర్నర్ పదవులకు జరిగిన ఎన్నికలలో అనూచానంగా రిపబ్లికన్‌లకు పెట్టని కోటలైన న్యూయార్క్, కాలిఫోర్నియావంటి పెక్కు రాష్ట్రాలలో వారు విజయం పొందారు. రాష్ట్రాల లెజిస్లేచర్లలో కూడా వారు తమ బలం పెంచుకున్నారు

కేవలం రెండేళ్లలో ఓటర్ల అభిమానాలు పెంతగా మారిపోయాయో ఈ ఎన్నికల ఫలితాలను బట్టి గ్రహించవచ్చు. 1972లో జరిగిన ప్రెసిడెన్షియల్ ఎన్నికలలో రిపబ్లికన్ అభ్యర్థి రిచర్డ్ నిక్సన్ డెమొక్రాట్ అభ్యర్థి అయిన మెక్‌గవర్న్‌ను చిత్తుగా ఓడించాడు అమెరికన్ చరిత్రలో ఏ ప్రెసిడెంట్ పొందనంతటి మెజారిటీని నిక్సన్ సాధించాడు. డెమొక్రాటిక్ పార్టీ ఇక ఇప్పటిలో తలఎత్తుకుని తిరగలేదని అప్పటిలో కొందరు జోస్యం కూడా చెప్పారు.

కాని, దాదాపు ఆ వెనువెంటనే రిపబ్లికన్ పార్టీ ప్రతిష్ఠకు తీవ్రమైన ఆఘాతం తగిలింది. వాటర్‌గేట్ వ్యవహారం, దానిలో ప్రెసిడెంట్ నిక్సన్‌తోసహా పలువురు రిపబ్లికన్ పార్టీకి చెందిన ఉన్నతాధికారులు వహించిన పాత్ర వెల్లడాయ, మరికొందరిపై విచారణ జరగవున్నది. తుది క్షణంలో రాజీనామా చేయడం వల్ల తప్పిపోయిందిగాని, లేకపోతే నిక్సన్ ఇంపీచ్‌మెంట్ కూడా జరిగేదే. ఇదంతా రిపబ్లికన్ పార్టీని దావుదెబ్బ కొట్టింది. దాని ఫలితమే మొన్నటి ఎన్నికలలో ఆ పార్టీ పరాజయం.

రిపబ్లికన్‌లు కాకపోతే డెమొక్రాట్లు—ఇంతేతప్ప అమెరికాలో మరొక పార్టికి స్థానం లేదు. ఓటర్లకు మరొక ప్రత్యామ్నాయమార్గం లేదు డెమొక్రాట్లు గెలుపొందడాన్ని బట్టి వారి పార్టీపట్ల ఈ రెండేళ్ళలో ఒక్క సారిగా ఓటర్లకు మోజు కలిగిందని అనుకోలేము. రిపబ్లికన్‌లపట్ల కలిగిన విముఖత్వమే డెమొక్రాట్ల విజయానికి కారణమైందని అనుకోవాలి. వాటర్‌గేట్ ఉదంతం రిపబ్లికన్‌ల పట్లనే కాక, అసలు ఆవినీతికి నిలయమైన అమెరికన్ రాజకీయ వ్యవస్థపట్లనే ప్రజలలో వైముఖ్యాన్ని కలిగించిందని కూడా భావించవచ్చు. లేకపోతే పద్నాలుగున్నర కోట్లమంది ఓటర్లలో కేవలం నూటికి 4 మంది మాత్రమే పోలింగ్‌లో పాల్గొనడం జరిగేది కాదు.

ఈ ఎన్నికల ఫలితాలు అమెరికన్ భావి రాజకీయాలపై ఎలా వుంటాయో చెప్పలేము. ప్రతినిధుల సభలో మూడింట రెండు వంతుల బలంతో డెమొక్రాట్లు ప్రెసిడెంట్ ఫోర్డ్‌ను ముప్పుతిప్పలు పెట్టినా ఆశ్చర్యం లేదు. ఇన్ఫ్లేషన్, నిరుద్యోగం సమస్యలు అమెరికాలో ప్రస్తుతం చాలా తీవ్ర రూపంలో వున్నాయి. వీటిని ప్రెసిడెంట్ ఫోర్డ్ సంతృప్తికరంగా ఎదుర్కొనలేకపోతే, మరి రెండేళ్లలో జరుగనున్న ప్రెసిడెన్షియల్ ఎన్నికలలో రిపబ్లికన్‌పార్టీ పరాజయం తప్పక పోవచ్చు కూడా.

న్యాయస్థానాలలో నియామకాలు

శ్రీ బ్రహ్మానందరెడ్డి సలహా

హైదరాబాద్, నవంబర్ 8—న్యాయస్థానాలలో అన్ని స్థాయిలలో ఓయామకాలకు ప్రతిభ వ్యక్తిత్వం ప్రత్యేక అర్హతలుగా వుండాలని కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు

బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ సి కృష్ణారెడ్డి చిత్రపటాన్ని ఆయన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఆవిష్కరించారు.

ప్రధాని సంతకం ఫోర్జరీతో దేశ, విదేశ ప్రముఖులకు లేఖలు వ్రాసిన 'ఘనుడు'

త్రిచూర్, నవంబరు 7— అమెరికా ప్రెసిడెంట్‌కు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రధాన మంత్రి "వ్రాసిన లేఖలు"తో సంబంధించిన బంధారం ఇక్కడి ఒక పెద్ద బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగిని అరెస్టు చేయడంతో బయటపడింది

ప్రధాన మంత్రి లెటర్‌హెడ్స్‌ను ఆ పెద్దమనిషి దొంగతనంగా సంపాదించి అక్రమ ప్రయోజనాలకు ఉపయోగించాడు.

ఉత్తరాలు వ్రాసిన ప్రధాన పెద్దమనిషి పేరు చేవాసి. అతడు ప్రధాన మంత్రి ఉపయోగించే లెటర్‌హెడ్స్‌ను ఎలాగో సంపాదించగలిగాడు. పర్యవసాన సమస్యలపై "ప్రముఖులకు" ప్రధాన మంత్రి సంతకాన్ని, మొహరును పోర్జరీచేసి వ్రాశాడు.

అతడు చాలా కట్టుదిట్టంగా వ్యవహరించినంతకాలం అరెస్టు కాకుండా పోలీసుల దారినుంచి తప్పించుకొన్నాడు. ఆ పుత్తరాలలో తేదీలు, ముద్రలు, పైలు నంబరుకూడా వున్నాయి. అంతేకాదు, హేతుబద్ధమైన గమనుపులోగా వర్యలు గైకొనకపోతే ప్రధాన మంత్రి పదవిచేసినట్టు రిపైండర్లుకూడా పంపాడని పోలీసులు అంటున్నారు.

ఆ మోసపు ఉత్తరాలలో భద్రత, రక్షణ వ్యవహారాలకు సంబంధించిన చిక్కులు ఏమీలేవు. ఆ పుత్తరాలు తీసుకొన్న వ్యక్తిని బెదిరించడంకూడా ఏమీలేదు. కేవలం, ఎవరి ప్రయోజనాలకు, జీవితానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలపై "సత్వర వర్యలు" గైకొనాలని మాత్రం ప్రధాన మంత్రి ఆదేశించినట్టు ఆ లేఖలలో వ్రాశాడట.

తన 19 వ ఏటనుంచి ఇలాంటి ఉత్తరాలు వ్రాసే అలవాటు కలదని చెవాసి పోలీసులకు చెప్పాడు.

రాబర్ట్ సభ నిర్ణయాలకు జోర్డాన్ పూర్తి మద్దతు

—కిసింజర్‌కు హుస్సేన్ స్పష్టీకరణ

అమ్మాన్, నవంబర్ 8—రాబర్ట్‌లో జరిగిన అరబ్ రాజ్యాల శిఖరాగ్రసభ తీర్మానాలతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు జోర్డాన్ రాజు హుస్సేన్ అమెరికా విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ కిసింజర్‌కు స్పష్టంచేసినట్టు ప్రధాని జాయిద్ రిఫాయ్ నిన్న ఇక్కడి చెప్పారు

డాక్టర్ కిసింజర్ ఇక్కడినుంచి డమాస్కస్ వెళ్ళిన తర్వాత రిఫాయ్ ఒక ప్రకటన చేస్తూ, పాలస్తీనా విమోచన సంస్థను బలపరుస్తూ రాబర్ట్ సభ చేసిన తీర్మానాలకు జోర్డాన్ కట్టుబడి వుండగలదని అన్నారు.

కిసింజర్ ప్రకటన

డాక్టర్ కిసింజర్ డమాస్కస్ బయలుదేరేముందు పత్రికలవారితో మాట్లాడుతూ, జోర్డాన్ సాయుకులతో తాను సుహృద్భావ, స్నేహ వాతావరణంలో చర్చలు జరిపానని, పశ్చిమాసియాలో శాంతి ఏర్పడాలని గురించి చర్చించానని చెప్పాడు.

ఇటీవల జరిగిన కొన్ని నిర్ణయాల వల్ల పశ్చిమాసియా సమస్య శాంతియుత పరిష్కారానికి కొన్ని చిక్కులు ఏర్పడినట్టు తాను జోర్డాన్ రాజుకు చెప్పినట్టు ఆయన విలేకరులకు చెప్పాడు.

పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి అమెరికా తన కృషి కొనసాగిస్తుందని డాక్టర్ కిసింజర్ తెలియజేశారు.

కాంగ్రెసు వాదులకు శ్రీ కాసు విజ్ఞాపన

హైదరాబాద్, నవంబర్ 7—ఆందోళనలకుగాని, ఉద్యమాలకుగాని కారణాలు కనుకొనాలని, యథార్థ పరిస్థితులను ప్రజలకు చెప్పాలని, ఆ విధంగా ప్రజాస్వామ్యాన్ని విస్తృతంగావించడానికి ప్రయత్నించే శక్తుల ప్రచారాన్ని ఎదుర్కొనాలని కేంద్ర మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు కాంగ్రెసువాదులకు సలహా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన సన్మానానికి సమాధానమిస్తూ, బీహార్ ఆందోళన గురించి ప్రస్తావించాడు.

అధికారంలో వున్నవారు తమ వైఫల్యాలకు కారణాలగురించి ఆత్మపరీక్ష చేసుకొనాలని, అలాంటి ఆత్మసంశోధన సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తాయని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మద్రాసు కార్పొరేషన్ మస్టర్‌రోల్ కుంభకోణం

మద్రాసు, నవంబరు 8— మద్రాసు కార్పొరేషన్ మస్టర్‌రోల్ కుంభకోణంలో 107 మంది ఫిండిలుపై నిన్న స్పెషల్ జడ్జి శ్రీ వి. చిదంబరం ఎదుట చార్జిషీట్లు దాఖలు అయ్యాయి.

1969 ఏప్రిల్, 1973 నవంబరు మధ్య కాలంలో వీరు 1.26 కోట్ల రూపాయల నిధులను అక్రమంగా పొందడానికి తప్పుడు ఎన్నినట్టు పోలీసు, విజిలెన్స్, ఆవినీతినిరోధకశాఖ డి. ఎస్. పి చార్జిషీటులో ఆరోపించారు.

హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 8—జంటనగరాలలో గుర్తింపు కార్డులున్న వారందరికీ నవంబరు నెలలో కార్డులపై హామీలుగా ఇచ్చే చక్కెరకోటాకాక అదనంగా మరొక కె. జి చక్కెర సప్లైచేయడం జరుగుతుందని హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలియచేశారు

సభలు-సమావేశాలు

హైదరాబాద్, నవంబరు 8— జవహర్ బాలభవన్ ఆధ్వర్యాన జరిగిన బాలల సప్తాహంలో పాల్గొన్న బాలబాలికలకు రేపు సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి బహుమతి ప్రదానం చేస్తారు ఈ ఏడాది నెహ్రూస్కౌటింగ్ రోలింగ్ షీల్డును వికెటేలోని సెంట్రల్ స్కూలు విద్యార్థులు గెలుచుకున్నారు.

పారిశ్రామిక భద్రతలో శిక్షణ తరగతులు

హైదరాబాద్‌లో కేంద్ర కార్మిక మంత్రిచే ప్రారంభం

హైదరాబాదు, నవంబరు 8— పారిశ్రామిక భద్రతనుగురించి తెలుగులో బోధించే కోర్సును కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శ్రీ కె.వి రఘునాథరెడ్డి నిన్న ఇక్కడ ప్రారంభించారు. రాష్ట్రంలో 36 మేనేజిమెంటుల నుంచి 90 మంది ఈ కోర్సుకు హాజరవుతున్నారు. రాష్ట్రంలో ఇలాంటి కోర్సు ప్రారంభించడం ఇదే ప్రథమం.

ఫ్యాక్టరీలలో ప్రమాదాలను తగ్గించడానికి, పారిశ్రామిక భద్రత, శిక్షణ సదుపాయాల అవశ్యకతను కేంద్ర మంత్రి నొక్కి చెప్పారు. ప్రమాదాల నివారణ చర్యల ప్రాధాన్యాన్ని మేనేజిమెంట్లు గుర్తించాలని శ్రీ రఘునాథరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు

ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీ వర సింహారావు తొలుత స్వాగతం చెబుతూ, ప్రాంతీయ ప్రాతిపదికపై ఇలాంటి పారిశ్రామిక భద్రతా కోర్సులను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

అమ్మకం పన్ను చట్టం సెక్షన్ సవరణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 7— రాష్ట్రంలోని డీలర్లనుంచి విడిభాగాలను కొనుగోలు చేసే పరిశ్రమలకు మూడు శాతం మించకుండా అమ్మకం పన్నులో రాయితీలు కల్పించుతూ ప్రభుత్వం అమ్మకం పన్ను చట్టంలోని అయిదవ సెక్షన్‌ను సవరించింది.

ఈ సవరణ ప్రకారం రాయితీలను అర్హమైన పరిశ్రమలను ప్రభుత్వం నిర్ణీతమైన రూపంలో ప్రకటిస్తుంది. రాయితీలు కల్పించడానికై చట్టం పేరుకు వర్తించే వివిధ పరిశ్రమల పనకాలను రూపొందించడానికి పరిశ్రమల శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌ను నియమించింది.

అమ్మకం పన్ను రాయితీ సౌకర్యాలను ఉపయోగించుకొనదలచిన పరిశ్రమల యజమానులు శ్రీ వి. వాసుదేవరావు, డిప్యూటీ డైరెక్టర్, డైరెక్టొరేట్ ఆఫ్ అగ్రికల్చర్, హైదరాబాద్, అడ్రసుకు వ్రాసి వివరాలు తెలుసుకొనవచ్చును.

జుడీషియల్ ఆఫీసర్ల సమస్యలు

న్యాయ వ్యవస్థ అనేది మన రాజ్యాంగంలో పేర్కొనబడిన మన పరిపాలనా శాఖలలోను ఒకటి. అది మన న్యాయ ఎరిపాలనలో ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తుంది. కార్యనిర్వాహక వర్గం, శాసన నిర్మాణ శాఖల మధ్య అది సమతూకాన్ని కాపాడుతుంది. న్యాయ నిర్వహణలో న్యాయమూర్తి నిజాన్ని కడుగొనాలి న్యాయాన్ని చేయడమేకాక, చేసినట్టు కూడా కనిపించాలి.

స్వతంత్రమైన న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి జీవనాడి వంటిది న్యాయమే దాని లక్ష్యం.

న్యాయవ్యవస్థను చేబడిన అధికారులకు అనేక బాధ్యతలు వున్నాయి న్యాయ ఎరిపాలనకై వారు నిరాడంబరమైన జీవితాన్ని గడపాలి; నిజాయితీగా జీవించాలి. ఆత్మసంయమనం వారికి ముఖ్యావసరం. ఈ సందర్భంలో సమాజంలోని సాధారణ వ్యక్తికి వుండే స్వేచ్ఛ వారికి వుండదు ఉండనేమే లేదు. తీర్పులను వ్రాస్తూ, కోర్టులో న్యాయనిదారణలో క్రమిస్తూ, రాత్రి కేసులను అర్థంచేసుకొనడానికి ప్రయత్నిస్తూ వారు ఎంతో శ్రమవడాలి ఒకరిధంగా తన కుటుంబానికి అతడు మానసికంగా దూరమైపోతాడు.

అయితే, ఈన్యాయనిర్వహణ వ్యవస్థలో ఉత్పత్తి జరగదని, దానిపై కొందరికి ఉపేక్షభావం వున్నది. కాని, ఒక వ్యక్తికి కిటికీలోని ముఖ్యాంగాలు ఎలాంటివో, న్యాయ నిర్వహణాధికారి కూడా సమాజానికి అంతే అవసరం

అందువల్ల, న్యాయ నిర్వహణాధికారులకు ఎలాంటి లోటులేకుండా చూడాలి. వారు నిజాయితీగా, హుందాగా జీవించడానికి తగిన ఎరిస్థితులను కల్పించాలి

కాబట్టి, తమ కష్టనిష్ఠురాలను వ్యక్తం చేయడానికి న్యాయ నిర్వహణాధికారులకు ఒక అసోసియేషన్ అవసరం. ఆ ఉద్దేశంతోనే న్యాయ నిర్వహణాధికారులు ఒక జుడీషియల్ ఆఫీసర్ల అసోసియేషన్‌ను స్థాపించుకున్నారు. ఆ అసోసియేషన్ అశయాలివి :

(1) రాష్ట్రంలోని న్యాయ నిర్వహణ వ్యవస్థ అధికారుల పని పరిస్థితులను మెరుగుపరచడం. వారి కష్టనిష్ఠురాల నివారణకు కృషి చేయడం.

(2) జుడీషియల్ ఆఫీసర్ల మధ్య సుహృద్భావాన్ని, అవగాహనను పెంపొందించడం.

3. జుడీషియల్ సర్వీసుకు చెందినవారి ప్రయోజనాలను కాపాడడం.

4. మృదులైన జుడీషియల్ ఆఫీసర్ల కుటుంబాలను సహాయం చేయడం

5 న్యాయుల, వారి కుటుంబం మధ్య సాంఘిక, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడం.

6 జుడీషియల్ ఆఫీసర్లకు నివాస సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి సహకార సంఘాల నిర్మాణాన్ని ప్రోత్సహించడం.

7 అసోసియేషన్ తరుపున ఒక పత్రికను నడపడం.

ఈలక్ష్యాలన్నింటిని సాధించడానికి జుడీషియల్ ఆఫీసర్ల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం అవసరం. కోర్టు ఫీజునుంచి దీన్ని ఏర్పాటుచేయవచ్చు ఈ నిధిని జుడీషియల్ అధికారుల గృహాల నిర్మాణానికి కూడా వినియోగించవచ్చు. పదవీవిరమణ చేసే జుడీషియల్ అధికారుల కుటుంబాలకు ఈ నిధినుంచి సహాయంచేయవచ్చు. పోలీసుల సంక్షేమ నిధివలెనే ఇలాంటి నిధిని అన్ని శాఖలకు ఏర్పాటుచేయడం చాలా అవసరమని ఇటీవల మన ముఖ్యమంత్రి అన్నారు

కాబట్టి, జుడీషియల్ అధికారుల సంక్షేమ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేయడం అవసరం.

గృహ వసతి సమస్య

ఒక జుడీషియల్ అధికారి ఒక చోట నుంచి దూరపు చోటికి బదిలీ అయినప్పుడు అతడు ఇంటికోసం అవస్థపడవలసివస్తున్నది. అతడు నిష్పక్షికంగా, నిర్భయంగా తన విధిని నిర్వర్తించవలసివుంది కాబట్టి ఇంటి విషయంలో అతడు ప్రజలపై ఆధారపడకూడదు అందువల్ల, పోలీసులకు, పి డబ్ల్యు డి. అధికారులకువలె జుడీషియల్ అధికారులకు కూడా గృహ నిర్మాణాన్ని ప్రభుత్వం పెంచనే చేపట్టాలి

ఇప్పటి జీవన వ్యయ ప్రమాణంతో పోల్చితే, జుడీషియల్ అధికారుల జీతాలు చాలా తక్కువ. అందువల్ల, జుడీషియల్ ఆఫీసర్ల జీతాలను పెంచడం అవసరం. 1961 కి పూర్వం వీరి జీతాలు మరీ తక్కువగా వుండేవి 1961 లో వీరి జీతాలను పెంచారు కాని, ఇప్పుడైనా మైనూరు, మద్రాసు పునుచేరి ప్రాంతాల జుడీషియల్ ఆఫీసర్ల జీతాలతో పోల్చితే, మన జుడీషియల్ ఆఫీసర్ల జీతాలు చాలాతక్కువ.

1969 లో సెలక్షన్ గ్రేడ్ పోస్టులను మంజూరు చేయడం జరిగింది కాని, డిస్ట్రిక్టు జడ్జీల కేడర్‌లో సెలక్షన్ గ్రేడ్ పోస్టులను మంజూరుచేయలేదు అందువల్ల, 20 శాతం రెండవ గ్రేడ్ జిల్లా జడ్జీలను ఒకటవ గ్రేడ్ జిల్లా జడ్జీలుగా రిజర్వు చేయడం చాలా అవసరం. ఒకటవ గ్రేడ్ జిల్లా జడ్జీల సంఖ్యను తొమ్మిదిగా నిర్ణయించడం అవసరం. కాని, ఇప్పుడు ఒకటవ గ్రేడ్ జిల్లా జడ్జీల సంఖ్య నాలుగు మాత్రమే వున్నది. వీరి జీతం మాత్రం నెలకు రు. 2250.

అలాగే హైకోర్టు జడ్జీల ఎపెయిల్లో మూడవ వంతును జిల్లా జడ్జీలకు కేటాయించి, ఈ న్యాయాన్ని అచ్చంగా అమలు పరిస్తే జుడీషియల్ అధికారులకు తమ శక్తిని, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కలుగుతుంది పోతే సబార్డినేట్ డిస్ట్రిక్టు జడ్జి ఉద్యోగాలను తీసుకునేవారి సంఖ్యను 25 శాతం నుంచి పది శాతానికి తగ్గించాలి. అప్పుడే సబార్డినేట్ జుడీషియల్‌కి కొంత ప్రోత్సాహం లభిస్తుంది.

రిటైరుమెంటు వయస్సు

హైకోర్టు జడ్జీల రిటైర్ మెంటు వయస్సు 60 నుంచి 62కు పెంచారు. కాని, ఇతర జుడీషియల్ ఆఫీసర్లు 55 సంవత్సరాలకే రిటైరు కావాలి. వీరి రిటైరుమెంటు వయస్సు కూడా 60 సంవత్సరాలకు పెంచాలి

జిల్లా కలెక్టర్లకు రెండు వందల రూపాయలు స్పెషల్ పేగా మంజూరు చేసినట్టే జుడీషియల్ ఆఫీసర్లకుకూడా యివ్వాలి.

శాశ్వతాధికారంగా నియమించబడిన జుడీషియల్ అధికార్లను ఎన్నిమెంటు చేయాలి అలాగే వారు ఉద్యోగ నిర్వహణలో అనేక మందికి అసంతృప్తి కలిగించవలసివస్తుంది. కాబట్టి వారికి తగిన రక్షణ కూడా ఎటీత్వం కలిగించాలి

మున్సిఫ్—మేజిస్ట్రేటు ఎస్థితి ఇంకా చిక్కాలు. కడప గుంటూరు, ప్రకాశం జిల్లాలలో కొన్ని ప్రాంతాలకు కూడా విస్తరింపజేయాలి. శిక్షణాలాలు కూడా కోర్టులకు సెలవుగా ప్రకటించాలి. ఇందువల్ల, తాము తమ వృత్తిని గురించి, కేసులను గురించి తీరుబడిగా ఆలోచించడానికి అవకాశం కలుగుతుందని జుడీషియల్ అధికారులు భావిస్తున్నారు

కోర్టులలో సాక్షులకు మంచినీరు, వెయిటింగ్ రూమ్ వసతులు చాలాచోట్ల వుండడం లేదని. వీటిని కల్పించాలని కూడా జుడీషియల్ అధికారులు కోరుతున్నారు.

—ఒక విలేకరి

తూర్పు గోదావరి జిల్లాలో వెంటనవంట అధికోత్పత్తి

చర్యలపై అధికారుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, నవంబరు 8— రెండవ వంటలో ఉత్పత్తిని పెంచడానికి గైకొనదగు చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులనే దిక్కడ చర్చలు జరిపారు

అధికారుల సమావేశం రెండు రోజుల పాటు జరిగింది.

జిల్లాలో 25 వేల ఎకరాలలో రెండవ వంట పండించడానికి చర్యలు గైకొంటున్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ రంగాచారి రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్య క్రమాన్ని ప్రారంభించుతూ జిల్లాలో అధిక రాబడిని సాధించడానికి జిల్లాలో నూటికి నూరువంతులు సాగు అగడానికి చర్యలు గైకొనాలని అధికారులను కోరారు

1973-74 సంవత్సరంలో జిల్లా లో మొత్తం వ్యవసాయభూమిలో 92 శాతం సేద్యం జరిగిందని అన్నారు.

మెట్ట ప్రాంతాలలో చెరువులువున్న ప్రాంతాలలో పొద్దుతిరుగుడు, వేరుసెనగ పంటలు పండించాలని కలెక్టర్ సూచించారు.

20 కిలోల నత్రజని, 50 కిలోల కాంప్లెక్స్, 50 కిలోల తదితర ఎరువులు సప్లయి చేయగలమని అన్నారు

మార్చి 15 వ తేదివరకు రెండవ వంటకు నీరు సప్లయి చేయగలమని ప్రకటించారు

రష్యాపట్ల చైనా వైఖరిలో మార్పు? : నిర్యుద్ధ సంధికి పీకింగ్ ప్రతిపాదన

మాస్కో, నవంబరు 7— ఉభయదేశాల మధ్య నిర్యుద్ధ సంధికి సరిహద్దుల నుంచి దళాల ఉపసంహరణకు చర్చలు జరపాలని చైనా నేడు సోవియెట్ యూనియన్‌కు ప్రతిపాదించినట్టు అధికార చైనా వర్గాలు ఇక్కడ తెలియజేశాయి

అక్టోబరు సోషలిస్టు విప్లవం 57వ వార్షికోత్సవం సందర్భంగా సోవియెట్ నాయకులకు ఎంపించిన సందేశంలో పీకింగ్ ఈ ప్రతిపాదన చేసినట్టు ఆ వర్గాలు తెలియజేశాయి.

పీకింగ్‌నుంచి మాస్కోకు ఇటీవలి సంవత్సరాలలో అత్యంత సమరస ధోరణితో ఎంపించిన సందేశంగా దీనికి ఎరగజేస్తున్నారు.

నిర్యుద్ధనంధి చేసుకోవాలని క్రెమ్లిన్ చేసిన ప్రతిపాదనలను చైనా నిర్లక్ష్యం చేసిందనిగాని, త్రిప్కొట్టిందనిగాని సోవియెట్ నాయకులు తరచుగా వాదిస్తూ వుండేవారు. ఇది "రష్యన్ వంచన"గా చైనా అధికారులు వ్యాఖ్యానించారు

రాష్ట్రంలో అదనంగా టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు

శ్రీ శంకర్ దయాళ్ శర్మ హామీ

హైదరాబాదు నవంబరు 8—రాష్ట్రంలో అదనంగా టెలికమ్యూనికేషన్ సంబంధాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నిన్న ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాలోచన సమావేశంలో హామీయిచ్చారు

రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులు గౌరవార్థం సమాలోచన ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ శర్మ నిన్న పాయంత్రం ప్రసంగిస్తూ, హైదరాబాద్‌ను దేశంలోని అన్ని పెద్ద నగరాలతోను, కొన్ని జిల్లా ప్రధాన కేంద్రాలతోను ట్రంక్ డయలింగ్ ద్వారా కలపాలని ఉద్దేశించినట్టు ఆయన చెప్పారు రాష్ట్రంలో ప్రతి వెయ్యిమందికి రెండు ఫోన్లు ప్రస్తుతం వున్నాయని, త్వరలోనే వీటిని వెయ్యి మందికి మూడింటికి పెంచడం జరుగుతుందని ఆయన చెప్పారు

అంతకుముందు సమాలోచన అధ్యక్షుడు శ్రీ ఆర్. డి షా ప్రసంగిస్తూ, ప్రతి ప్రతిపాదనకు వర్తక సమాజం కృషి, సమస్యలను తెలిపేందుకు సమాలోచన ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. విద్యుత్ కొరత, వ్యాగన్ల కొరత, కార్మికులలో క్రమశిక్షణారాహిత్యం, కార్మికసంఘాలలో బయటి వారి జోక్యం మున్నగు సమస్యలను ఆయన పేర్కొన్నారు.

రిపోర్టర్ సమ్మెం

మిమ్మల్ని భద్రతా చట్టం కింద అరెస్టుచెయ్యాలో, రక్షణ నిబంధనల కింద అరెస్టు చెయ్యాలో తేలలేదు. కానీవ్వు ఆగండి!

టెలిఫోన్ బిల్లులపై ఫిర్యాదుల పరిశీలన

జంటనగరాలలో ప్రత్యేక విభాగం ఏర్పాటు

హైదరాబాదు, నవంబరు 8—జంట నగరాలలో టెలిఫోన్ బిల్లులపై ఫిర్యాదులపరిశీలనకు ప్రత్యేక విభాగం ఏర్పాటు అవుతుంది

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ ఎస్.డి. శర్మ నిన్న ఇక్కడ ఈ వివరం చెప్పారు.

పోస్ట్ కార్డు ధర 10 పైసలు చేసినప్పటికీ రెండున్నర కోట్ల రూపాయలు నష్టం వస్తున్నదని ఆయన చెప్పారు.

దేశంలో త్వరలో ఆధునిక యుద్ధ నౌకల ఉత్పత్తి

రక్షణ శాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 8—దేశంలో త్వరలోనే శక్తివంతమైన జెట్ ఫైటర్ల ఉత్పత్తి చేయడం జరుగుతుందని రక్షణశాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడిక్కడ చెప్పారు. ఆధునిక ఎలక్ట్రానిక్స్ పరికరాలు అమర్చిన యుద్ధనౌకలనుకూడా ఆధునాతన యుద్ధనౌకలనుకూడా ఉత్పత్తిచేయనున్నట్టు ఆయన చెప్పారు.

సుదీర్ఘ పరిహద్దులు, తీరంగల దేశాన్ని రక్షించడానికి ఈ ఆధునిక సైనిక యుద్ధ సామగ్రి అవసరమైందని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు సాయుధబలాలు అన్నివిధాల స్వయంసమృద్ధి కలిగివుండాలని ఆయన అన్నారు.

14 న ప్రత్యేక తపాలాబిళ్ళ విడుదల

న్యూఢిల్లీ, నవంబరు 7— నవంబరు 14 బాలల దినోత్సవంనాడు ప్రత్యేకతపాలబిళ్ళను, ఫస్టుడే కవర్‌ను విడుదల చేస్తారు ఆ బిళ్ళను పూర్తిగా బాల కళాకారులు డిజైన్ చేశారు.

బాల చిత్రకారులు (శ్రీ రాజేష్ భాటియా (ఈయన వేసిన డిజైన్‌లో 25 పైసల బిళ్ళ) శ్రీ తులు పర్వ (ఈయన కవర్ డిజైన్ చేశారు) జాతీయ ప్రదర్శనలలో విద్యార్థులు.

దక్షిణాఫ్రికాకు డేవిసికప్ బహూకరణ

కొడై, నవంబరు 7—1974 డేవిస్‌కప్ ట్రోఫీని దక్షిణాఫ్రికాకు బహూకరించారు దక్షిణాఫ్రికా జాతివివక్షత విధానాన్ని అనుసరిస్తున్నందున ఫైనల్స్‌లో ఆడడానికి ఇండియా జట్టు నిరాకరించినందున ఆ బహుమతి దక్షిణాఫ్రికాకు ఇచ్చినట్టు అంతర్జాతీయ లాన్ టెన్నిస్ సమాఖ్య నిన్న హఠాత్తుగా ప్రకటించింది.

దేశంలో ప్రత్యేక జనవాక్యం

రాష్ట్రంలో ఎం. బి. బి. ఎస్. సీట్ల పరిస్థితి

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్ కోర్సుకు సెలెక్షన్ నిమిత్తం అభ్యర్థులనుంచి దరఖాస్తులను కోరడం జరిగింది.

మన్యుత్రి ఎతకం ప్రకారం సర్కార్ జిల్లాలకు చెందిన అభ్యర్థులను గుంటూరు, విశాఖపట్నం వైద్య కళాశాలకు రాయలసీమ జిల్లాలకు చెందిన వారిని తిరుపతి, కర్నూలు మెడికల్ కాలేజీలకు తెలంగాణా జిల్లాల అభ్యర్థులను హైదరాబాదు రెండు కాలేజీలకు కేటాయించడం జరుగుతుంది. ఈ ఆరు కాలేజీలలో మొత్తం 880 సీట్లు మాత్రం వున్నాయి. వీటిలో 350 తెలంగాణా జిల్లాలకు 300 సర

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం S. T. U.

స్కీము నెం. 10/74

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన మిత వ్యయముతో కూడుకున్న కో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకము తయారుచేయు ప్రయత్నములో వున్నది గాన పబ్లిక్ ప్రయోజనముల కొరకు షెడ్యూలు Iలో తెలియపరచినట్లు ఏరియా/రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ చే నడిపించేందుకు కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది.

మరియు అందుచేత ఈ అవసరము కొరకై దిగువ నీయబడిన షెడ్యూలు IIలో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని సిద్ధము చేసినది. అది పబ్లిక్‌కు తెలియపర్చుటకు మోటారు వాహనముల చట్టము 1939 యొక్క 68 సి. సెక్షన్ క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురింపబడినది.

షెడ్యూలు—I

సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు	విశాఖపట్టణం—అనకాపల్లి

షెడ్యూలు—II

1 రూటు (బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు)	విశాఖపట్టణం — అనకాపల్లి (వయా) గాజువాక మరియు అగ్నంపూడి (38 కి మీ)
2 ఏరియా (బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్ మధ్యగల స్టేషన్లు మరియు రూటు పొడవు)	—
3 పట్టణ సర్వీసులా లేక మొఫిసిల్ సర్వీసులా లేక రెండూనా	మొఫిసిల్ సర్వీసు—స్టేజీ కారేజీ
4 పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతర్లకా ఇతర వ్యక్తులుగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడపవలసిన స్టేజీ కారేజీల సంఖ్య	దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజీ కారేజీ పర్మిట్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజీ కారేజీ పర్మిట్లు కలిగివున్న ఇతరవ్యక్తులు పూర్తిమినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన బస్సులు నడుపుటకు ఉద్దేశింపబడినది.
అ) గరిష్ఠ సంఖ్య	9
బి) కనిష్ఠ సంఖ్య	3
సి) టైపు	పెలూన్
డి) కెపాసిటీ	44—60 సీటింగ్ కెపాసిటీ
5 పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతర్లకా ఇతర వ్యక్తులుగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడపవలసిన ట్రిప్పులసంఖ్య	దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా. ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజీ కారేజీ పర్మిట్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజీ కారేజీ పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు ఉద్దేశింపబడినవి. గరిష్ఠ సంఖ్య—48 కనిష్ఠ సంఖ్య—16
6. ప్రత్యేక సందర్భాలలో సమకూర్చడానికి వీలుగాను, సర్వీసు నిర్వహణలో రిజర్వులో వుంచ సంకల్పించబడిన స్టేజీ కారేజీల సంఖ్య.	ప్రాంతములో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం ఫ్లీటులో 12½% రిజర్వుగా వుంచబడును.
7. వాహనాలకు హౌసింగ్ నిర్వహణ మరియు మరమ్మతులకు చేయదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతంవున్న మరియు ఉద్దేశింపబడిన ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మతు సౌకర్యాలను సమకూరుస్తాయి.
8 ప్రయాణీకుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయదలచిన ఏర్పాట్లు.	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషను మరియు దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా వేసవికాలములో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాల ఏర్పాట్లు చేయడానికి సంకల్పించబడినది.
